## 77 రక్షకునియందలి విజయము

రా – శహన తా – త్రిపుట

విజయగీతముల్ పాడరే – క్రీస్తుకు జయ – విజయగీతముల్ పాడరే = వృజిన మంతటి మీఁద – విజయ మిచ్చెడు దేవ – నిజకుమారుని నామమున్ – హృదయములతో – భజన జేయుచు నిత్యమున్ ॥విజయ॥

1. మంగళముగ యేసుఁడే – మనకు రక్షణ – శృంగమై మరి నిల్చెను – నింగిన్ విడిచి వచ్చెను – శత్రుని యుద్ధ – రంగమందున గెల్చెను = రంగు మీరఁగఁదన – రక్తబలము వలనఁ – పొంగు నణఁగఁజేసెను – సాతానుని బల్ – క్రుంగ నలిపి చీల్చెను ॥విజయ॥

2. పాపముల్ దొలఁగింపను – మనలను దన స్వ – రూపంబునకు మార్చను – శాపం బంతయు నోర్చెను – దేవుని న్యాయ – కోపమున్ భరియించెను = పాప మెరుఁగని యేసు – పాపమై మనకొరకు – పాపయాగము దీర్చెను – దేవుని నీతిన్ – ధీరుఁడై నెరవేర్చెను ॥విజయ॥

3. సిలువ మరణము నొందియు – మనలను దనకై – గెలువన్ లేచిన వానికి – చెలువుగన్ విమలాత్ముని – ప్రేమను మనలో – నిలువన్ జేసిన వానికిఁ = కొలువుఁ జేతుమెగాని – ఇలను మరువక వాని – సిలువ మోయుచు నీ కృపా – రక్షణ చాల విలువ గలదని చాటుచు ॥విజయ॥

– అల్లూరి పెదవీరాస్వామి

## 78 క్రీస్తు సేవా సాఫల్యత

రా – జంఝూటి తా – ఏక

యేసు భజనయే మనలను ఆ సుగతికిఁ దీయు – జనులారా = దాసజనులు జేయు పలు – దోసములు మోయు ॥యేసు॥

1. మేల [1]కులశీల వ్రత – [2]జా [3]లాధిక మేల = చాల మన మీలాగునఁ – [4]గాలావధిఁ గూల ॥యేసు॥

[1]కులాచారము. [2]సమూహము. [3]మొదలైనవి. [4]కాలాంతముందు.



2. [1]అక్షయ కరుణేక్ష [2]భువన – రక్షణ [3]ఖల శిక్షా = ధ్యక్ష [4]బుధ పక్ష కృత – మోక్ష యను [5]దీక్షన్ ॥యేసు॥

3. మాటికి [7]మిన్నేటికిఁ బో – నేటికిఁ గాల్ నొవ్వ = సూటిగ నరకోటి [8]దురిత – వాటములను [9]మీటు ॥యేసు॥

4. [10]శ్రోత్రము యపవిత్ర నర చ – రిత్రలు వినఁబోక = మైత్రిని బరమాత్ముని కథ – మాత్రము విను మనుచున్ ॥యేసు॥

5. మన జీవనమునకు మారుగఁ – తన ప్రాణము నిచ్చెన్ = తన రక్తముచేఁ బావన మొనరించెను మనలన్ ॥యేసు॥

– విలియం దాసన్

## 79 యేసు భజన

రా – జంఝూటి తా – ఆది

శ్రీ యేసునే – భజించు – నా మనసా – శ్రీ యేసునే భజించు = శ్రీ యేసు ప్రభునే భజించు – నా మనసా – శ్రీ యేసునే భజించు ॥శ్రీ యేసు॥

1. యేసు త్రిత్వమం – దీశ కుమారుఁడు = భాసురుఁ దాతఁడు – భూషిత రక్షకుఁడు ॥శ్రీ యేసు॥

2. నరుల దురితస్థితిఁ – గరుణించి వారికిఁ = పరమ సుఖము లిడ – పరికించి వచ్చిన ॥శ్రీ యేసు॥

3. స్వామికి మహిమయు – భూమికి నెమ్మది = క్షేమము నియ్యను – లేమిడిఁ బుట్టిన ॥శ్రీ యేసు॥

4. నరులను తండ్రితో – నైక్యము జేయగ నిరతము వేఁడెడి – నిజప్రాపకుఁ డగు ॥శ్రీ యేసు॥

5. మూఁడవ దినమున – మృత్యువు నోడించి = తడయక పునరు – త్థానము నొందిన ॥శ్రీ యేసు॥

– యెషయా వీరమార్టిన్

[1]శాశ్వతమైన కరుణ గల చూపుగలవాఁడా. [2]లోకమును రక్షించువాఁడా. [3]పాపులను శిక్షింపనధికారి. [4]జ్ఞానుల పక్షమైనవాఁడా. [5]మోక్షస్థానమునుచేసినవాఁడా. [6]నిలకడచేత. [7]గంగానది? [8]పాపములను అడ్డులను, లేకపాపము యొక్క యభివృద్ధులను. [9]పోఁగొట్టు [10]చెవి.